




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 8, మే, 2025




# అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకోబోనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. బుధవారం చర్ల మండలంలో పర్యటించిన ఆయన పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించారు. భద్రాచలం నియోజకవర్గం లోని వాజేడు వెంకటాపురం మండలాలలో పర్యటన ముగించుకుని మధ్యాహ్నం చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో రూ 20 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్దిదారుడు వాసం ముసలయ్య గృహంలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలతో భోజనం చేశారు. సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, ఈ పథకం ద్వారా 80% బడుగు బలహీన వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. వాణిజ్య పంట అయిన మిరప సాగుతో గత కొద్ది సంవత్సరాలుగా రైతులు నష్టాలు చవిచూస్తున్నారని ప్రత్యామ్నాయంగా మామిడి మునగ పంటలు సేంద్రీయ పద్ధతుల్లో పండించి అధిక లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు. 2లో

- అధికారులపై మంత్రి పొంగులేటి ఫైర్
- మంత్రికి ఫిర్యాదు చేసిన మహిళలు
- అవకతవకలు చేస్తే ఊరుకునేది లేదు.....
- చర్ల మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి
- సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం
- సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయాలని రైతులకు సూచన



- 35 ఎకరాలు,166 కోట్లుతో భవనాల నిర్మాణం
- కార్పొరేట్ తరహా హంగులతో కొత్త భవనాలు
- నేడు మెడికల్ కళాశాలకు భవనాలకు శంకుస్థాపన
- వేడుకలో పాల్గొననున్న మంత్రులు భట్టి, తుమ్మల, రాజనర్సింహ, పొంగులేటి

# వైద్య విద్యార్థులకు మహార్దశ

ఖమ్మం సూర్య బ్యూరో : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. ఖమ్మం మెడికల్ కళాశాలకు అత్యాధునిక హంగుల తో కార్పొరేట్ తరహాలో కొత్త భవనాలకు గురువారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా భూమి పూజ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి . జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాల ప్రస్తుతం చాలీచాలని భవనాలలో తరగతులు కొనసాగుతున్నాయి. 2లో..



- నేడు జరిగే డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి
- ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ జిల్లా కలెక్టర్

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, మే - 07 : నేడు (మే -8) న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 2వ పేజీలో...



- నీటి ఎద్దడి నివారణకు రూ 8.92కోట్ల డిఎంఎఫ్టి నిధులు మంజూరు
- తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు
- త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం- ఎమ్మెల్యే కూనంనేని

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. 2లో



# టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ & ఆర్‌టిఐ కన్వీనర్ గా చంద్రశేఖర్ గుప్తా

ఖమ్మం లీగల్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్ టి ఐ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ కు చెందిన కోన చంద్రశేఖర్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. 2లో

# సమిష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

ఎర్ర జెండానే పేదవర్గాల అండ



2లో

# వైద్య విద్యార్థులకు మహర్దశ

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం మెడికల్ కళాశాలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రఘునాథపాలెం మండలం బల్లేపల్లి శివారులో 35.03 ఎకరాలలో 166 కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాల నూతన భవనాలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారు. ఈ నూతన శంకుస్థాపన వేడుకలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

### భవిష్యత్తు అవసరాల దృష్ట్యా...

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న ఖమ్మం మెడికల్ కళాశాల మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలని మంత్రి తుమ్మల సంకల్పం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు చేశారు. కార్పొరేట్ వైద్య కళాశాలలను తలదన్నేలా నిర్మాణం చేపట్టేందుకు మంత్రి తుమ్మల కంకణం కట్టుకున్నారు. పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఏర్పాటు, ఇతర అవకాశాలకు అనుగుణంగా దీనిని అత్యాధునిక వసతులతో రూపకల్పన చేశారు.

### పేద విద్యార్థులకు వరం....

మెడికల్ విద్య శ్రీమంతులకు మాత్రమే అవకాశం ఉండేది. కానీ ఖమ్మంలో ప్రభుత్వం ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న వైద్య కళాశాల ప్రతిభ గల పేద విద్యార్థులకు వరంగా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ అధ్యాపకులతో కార్పొరేట్ కు దీటుగా నిర్మించేలా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అభివృద్ధి అనే మంత్రాన్ని మంత్రి పదవితో ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఆవిశ్రాంతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి మంత్రి తుమ్మల కృషి చేస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు,ఏజెన్సీ గిరిజనులకు వైద్య మరింత చేరువ చేసేలా చర్యలు చేపడుతున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి





మే 8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ - ఆర్‌టిఐ కన్వీనర్‌గా చంద్రశేఖర్ గుప్తా

మొదటి పేజీ తరువాయి

కోన చంద్రశేఖర్ గుప్తా గతంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.తన నియామకానికి సహకరించిఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, దండా సుధాకర్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సింగం జనార్ధన్ కు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదు



మొదటి పేజీ తరువాయి

ఎన్ ఆర్ ఈ జీ ఎన్ నిధులతో పంట పొలాలలో ఫాం పాండ్ లు ఏర్పాటు చేసుకొని చేపలను పెంచి ఉపాధి పొందవచ్చునని తెలిపారు. తదుపరి లక్ష్మీ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో రూ 1కోటి వ్యయంతో నిర్మించిన శాఖ గ్రంధాలయ భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కు అవసరమైన పుస్తకాలను, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ నిర్వాహకులను ఆదేశించారు. తేగడ గ్రామంలో పుల్లరి సుధాకర్, సరోజిని దంపతులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వని విధంగా ఒకొక్క ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు ఇస్తుందని పేద వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఐదు లక్షలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తేగడ గ్రామంలోని మహిళలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో పలు అవకతవకలు చోటుచేసుకున్నాయని, ముంపు ప్రాంతాల ప్రజలకు మొండి చెయ్యి చూపి అనర్హులను జాబితాలో చేర్చారని ఫిర్యాదు చేయడంతో అధికారుల తీరుపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అర్హులైన పేద ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోబోనని హెచ్చరించారు. ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు గురి కాకుండా అర్హుల జాబితాను తయారు చేయాలని సూచించారు. తేగడ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తీరుపై మండిపడ్డారు. ప్రజల కోసం పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించారు. రాజకీయాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలని, ప్రభుత్వ పథకాలు పేదలకు అందకుండా చేసేది రాజకీయం కాదని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, చర్ల మేజర్ గ్రామపంచాయతీలో మొదటి విడతగా 69 మందిని ఎంపిక చేశారని ఈ జాబితాను కనీసం 150 మంది వరకు పెంచాలని చర్ల మండల సిపిఎం నాయకులు కోరగా పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే నేరుగా తనకు ఫిర్యాదు చేస్తే ఆ పేర్లు వెంటనే తీసేస్తామని తెలిపారు.



### ఫైర్ స్టేషన్ మంజూరు చేసేందుకు కృషి చేస్తాను- పొంగులేటి

చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ లేనందున అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులు కట్టుబట్టలతో రోడ్డున పడుతున్నారని వేసవి కాలం వస్తుందంటేనే ఎక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతాయోనని భయమేస్తుందని చర్ల కేంద్రంగా ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని తుండుం దెబ్బ నాయకుడు తాటి రామకృష్ణ విన్నవించగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు ఖచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.ఈ పర్యటనలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, ఐటీడీఏ పీవో బొజ్జ రాహుల్, ఆర్డిఓ దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, చర్ల మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

మొదటి పేజీ తరువాయి

కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గలో నీటి సమస్య పరిష్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డిఎంఎఫ్టి) ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వలు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగేట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారంకోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు,డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిష్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిష్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

# సమిష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### ఎర్ర జెండానే పేదవర్గాల అండ

### కూనంనేని కృషితో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి రూ.6.32కోట్లు మంజూరు.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** గ్రామీణ ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి గ్రామాన్ని సిపిఐ ప్రతినిధిబృందం సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. ఎర్ర జెండానే పేదవర్గాలకు, గ్రామీణ ప్రజలకు అండగా ఉంటుండదని, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పెనుబల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన రహదారి సమస్యను గుర్తించిన స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పెనుబల్లి బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.6కోట్లు మంజూరు చేశారని, అదేవిధంగా గ్రామంలో రూ.32లక్షల వ్యయంతో అంతర్గత రహదారులు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. పెనుబల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించి 150మంది ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం కృషి చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కిలారు ప్రసాద్, భవాని, ఇనుములా నర్సింహా రావు, బి భాస్కర్, బి కిరణ్, శరభ చారి, ఈ శ్రీను మురళి, పశయ్య, గాదె వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సైనికులకు అభినందనలు తెలిపిన వేద పండితులు విజయ మారుతి శర్మ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– పాకిస్తాన్‌లోని తీవ్రవాదుల శిబిరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట విజయవంతంగా దాడులు నిర్వహించి 12 మంది తీవ్రవాదులను మట్టికరిపించి భారత్ దమ్మును చూపించిన భారత్ ఆర్మీకి వేద పండితులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత, ఆగమకేసరి బిరుదాంకితులు శ్రీ శ్రీ విజయ మారుతి శర్మ అయ్యగారు బుధవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ తీవ్రవాదులను మట్టు పెట్టిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ పాత్రికేయులతో ఆయన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ పులుల జింక ముందు ఉడాలి... సింహం ముందు కాదు...భారతీయులను రెచ్చగొడితే ఎలా ఉంటుందో పాకిస్తాన్ తీవ్రవాదులకు ఇప్పుడు అర్థం అవుతుంది అని అన్నారు. కొంతవరకే సహనంగా ఉంటాం... సహనాన్ని పరీక్షిస్తే.. ఉగ్రవాదులపై దబిడి దిబిడే...భారతీయుల ఒక రక్తం బొట్టు భూమి మీద పడిన దాని ప్రభావం ఇలాగే ఉంటుందని వేద పండితులు విజయ మారుతి శర్మ అన్నారు. సింధూర రుధిరపు రంగు తొడిగితే గగనతలమై గర్జించిందని వాయువేగంతో పరిగెడుతూ నిప్పుల వర్షాన్ని కురిపించి.మెరుపు దాడుల్లో భారత సైన్యం ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడి లక్ష్యసాధనలో గెలిచి సరైన ప్రతీకారాన్ని తీర్చుకుందని అన్నారు సైనికులందరూ భారతమాత సాక్షిగా ముష్కరులను మట్టుపెట్టారని అన్నారు. శత్రువులపై సింధూర ఆపరేషన్ నిర్వహించి భారతావని గర్వించేలా సైనికులు గర్జించారని అన్నారు భారతదేశ సైనికులు అందరికీ యావత్ దేశం వందనాలు అర్పిస్తుందన్నారు. జయహో భారత్ జయ జయహో భారత్ అని నినదించారు.

# ఘనంగా వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు





దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వెంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వాసవి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించారు. ఉదయం 6 గంటలకు కలిశ స్థాపన, వాసవి మాతకు పంచామృత అభిషేకాలు నూతన వస్త్రాలంకరణ అనంతరం చిన్నారులచే కన్యక పూజలు నిర్వహించారు. తదనంతరం సంఘం అయ్యప్ప స్వామి ఆలయం నుండి దమ్మపేట పుర వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పదో తరగతి, ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్యులు విద్యార్థులు ను సన్మానించారు. నారాయణ సేవ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మందవల్లి సురేష్,వెంకటేశ్వరరావు, అత్తులూరి పోసి, పసుమర్తి రాంభద్రం, దారా యుగంధర్, మాడా లక్ష్మీనారాయణ, ప్రదీప్, వినోద్, అడపా సాయి,సాయిరాం, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మారెప్పగూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతం





దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) – స్థానిక వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో మారెప్పగూడెం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలన్నారు. యూరియాను అదేవిధంగా రసాయనాలను తగిన మోతాదులో వాడటం వలన సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు పంటల సాగులో పాటించవలసిన శాస్త్రీయ మెలకువలు గురించి వివరించారు.అనంతరం వ్యవసాయ సహ సంచాలకులు, డాక్టర్ కే. రవికుమార్ మాట్లాడుతూ విత్తనాలు మరియు రసాయనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పని సరిగా రసీదులను భద్రపరచుకొని, ఏదైనా సమస్యలు వచ్చినట్ట యితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే ఉంటారు అని తెలియ పరిచారు. అదేవిధంగా సాగునీరు వినియోగంలో పాటించాల్సిన టువంటి శాస్త్రీయ మెలకువలను రైతులకు వివరించారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాంప్రసాద్ భూసార పరీక్షలకు మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి, ఏ పోషకాలను పంటలకు ఏం మోతాదులో ఏ విధంగా వాడాలి తెలిపారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను రైతులకు వివరించారు. దమ్మపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. అనంతరం దమ్మపేట మండలం ఉద్యాన అధికారి సందీప్ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగులో పాటించా ల్సినటువంటి మెలకువలు, పంట అవశేషాలను భూమిలో కలియ పెట్టుకోవడం వల్ల కలిగేటువంటి ప్రయోజ నాలను గురించి రైతుల కు వివరించారు. అనంతరం చీపురుగూడెం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ సుబ్బారావు మాట్లాడుతూ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అని కార్యక్రమాన్ని చేపట్టి శాస్త్రవేత్తలను రైతులకు మరింత చేరువ చేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషిని అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్,అనుబా బు,కేశవరావు,వ్యవసాయ కళాశాల విద్యార్థులుతోపాటు,మారప్ప గూడెం,చీపురుగూడెంరైతులుసోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు భేష్



**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**వైద్య చరిత్రలో అరుదైన డెలివరీ చేసి సర్కార్ వైద్యంపై నమ్మకం కలిగించారు.**

**మిడ్వైఫ్ సుజాత, వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే**

**డీసీహెచ్ఎస్ రవిబాబు, పాల్వంచ సూపరింటెండెంట్ రామ్ ప్రసాద్‌ని ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే.**

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోత్సహించాల్సిందేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎదురు కళ్ళతో కవలలు ఉన్న పాల్వంచ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన జూపల్లి పల్లవి అనే గర్భిణీకి వైద్య చరిత్రలోనే అరుదైనదిగా నార్మల్ డెలివరీ చేసి అబ్బురపర్చారు. వైద్య చరిత్రలోనే ఇది నార్మల్ డెలివరీగా రికార్డు నమోదు చేసుకుంది.పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చోటుచేసుకున్న ఈ అరుదైన డెలివరీపై బుధవారం స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. డెలివరీ చేసిన మిడ్వైఫ్ సుజాత, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మీ, నిత్యం ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ పేదలకు వైద్యం అందించడానికి,ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుతున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ సోమరాజుదొర లను ఆయన అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశా లలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన అరుదైన డెలివరీ ప్రక్రియ సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.

# ప్రజలకు మంచినీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలం

**వారం రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజల అవస్థలు**

**పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గత వారం రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదని అధికారులకు సమస్య పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని, నెల,రెండు నెలలకు ఒకసారి రోజుల తరబడి కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. పట్టణంలో సరఫరా అవుతున్న కిన్నెరసాని మంచినీరుతో పాటు సింగరేణి సంస్థ ద్వారా బస్తీల్లో వీధి కుళాయిలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి స్వచ్ఛమైన మంచినీటిని నిర్దిష్ట సమయంలో ప్రతీ రోజు అందించాలని డిమాండ్ చేశారు.

# దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు తండ్రి వేముల నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలోని నరేష్ బాబు స్వగృహంలో బుధవారం నిర్వహిస్తున్న నారాయణ దశదినకర్మలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, వేముల రమణారావు, అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త గుజ్జా పూర్ణ చంద్రరావు,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి ఆంక్షలు తగవు

**షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి**

**చాంద్ పాషా డిమాండ్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఎలాంటి ఆంక్షలు విధించకుండా దరఖాస్తుదారులందరికీ పథకం వర్తింపజేయాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా కోరారు.ప్రభుత్వం రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగులకు స్వయం ఉపాధికి తోడ్పాటు అందించేందుకు దరఖాస్తులను స్వీకరించిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 16.50 లక్షల మంది ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని వివరించారు.ప్రభుత్వం సిబిల్ స్కోర్,బ్యాంకు షూరిటీ,బ్యాంకు డిపాజిట్ పేరుతో నిబంధనల విధించి యువ వికాసం రుణాలు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లుతుందన్నారు.ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఎలాంటి షరతులు విధించకుండా నిరుద్యోగులను ఉపాధి కల్పించాలని,దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఈ పథకం వర్తింపచేయాలని చాంద్ పాషా డిమాండ్ చేసారు.

# కమ్యూనిస్టు పార్టీ వెంటే బడుగు, బలహీన వర్గాలు

**దళితకాలనీల అభివృద్ధి, మౌలిక వసతులకోసం కృషి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)** - నియోజకవర్గ పరిధిలోని దళిత, గిరిజన కాలనీలు, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, ఆయన కృషికి సహకారం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. బుధవారం పట్టణపరిధిలోని పాత కొత్తగూడెం ఎస్సి కాలనీ పార్టీ శాఖ సమావేశం నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. గ్రామాలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులకే పేదలు కష్టాలు తెలుసని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీ వెంటే పేద, బడుగు, బలహీన వర్గాలు ఉంటారని, పార్టీకి వారే బలమన్నారు. సమస్యలను గుర్తించి చైతన్యవంతమైన ఉద్యమాలు, పోరాటాలు చేయడం ద్వారానే పరిష్కారం లభిస్తుందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో భవాని, కిలారు ప్రసాద్, కళ్లకుల భాస్కర్, నాగేందర్, రామారావు, బండి మంగ, గుర్రం వెంకటేశ్వర్లు, అంజి, జ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మినేని సత్యనారాయణ చిత్రపటానికి వెంకటరెడ్డి నివాళి




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - జూలూరుపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని సత్యనారాయణ ఇటీవల గుండెపోటుతో మరణించారు. బుధవారం వారి కుటుంబ సభ్యులు దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుదుకూరి మధుసూదన్ రావు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, చౌడం నరసింహారావు,నర్వనేని పుల్లారావు,యల్లంకి చిన్న నాగేశ్వరావు, దుద్దుకూరి నరసింహారావు, కోడెం జోగారావు, పురస్తపురపు శ్రీను, మాడుగుల నాగరాజు, మంద దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు నాయకులు కిరణ ఆరవ వర్ధంతి




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**- పాల్వంచ టౌన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రనాయకులు స్వర్గీయ ఎన్ వెంకటేశ్వర్లు, కిరణ్, ఆరవ వర్ధంతిని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లఅర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ కిరణ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్మికుల కోసం కష్టజీవుల కోసం ఎన్నో పోరాటాలకి నాయకత్వం వహించి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కిరణ్ లాంటి నాయకుల స్ఫూర్తితో మనందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పి తులసీరామ్, కార్యవర్గ సభ్యులు కే సత్య, సీనియర్ నాయకులు బాసర నారాయణ, ఎన్ సోమలింగం, ఎస్ కే యాకూబ్, మౌలానా, పి సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జైహింద్.. భారత ఆర్మీకి అభినందనలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)**- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ సైన్యం సింధు ఆపరేషన్ పేరుతో.. పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో.. మాటువేసి శిబిరాలలో తలదాచుకున్న 9 ఉగ్రవాదుల శిబిరాలపై గురిపెట్టి మెరుపు దాడి చేసి100 మంది ఉగ్రవాదులను హతమార్చటం దేశ ప్రజలందరూ.. భారత సైన్యానికి జేజేలు పలుకుతూ హర్షిస్తున్నారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డిఆర్ యుసిసి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి భారత సైన్యానికి ఆర్మీకి అభినందనలు తెలిపారు.రాజకీయాలకు, మతాలకు, కులాలకు అతీతంగా భారత జాతి ఐక్యంగా హర్షిస్తుందని, మానవత్వం లేని టెర్రరిజాన్ని పూర్తిగా అంతం చేయటమే లక్ష్యంగా భారత్ సైన్యం ముందుకు సాగాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిఆరాధన మహోత్సవం





**పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** - శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 వ ఆరాధన మహోత్సవాలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ పరిధి విరాట్ నగర్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి పెద్దోజు నాగా చారి, అరిందల యశ్వంత్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామివారి మూల తంత్ర హెూమ కార్యక్రమం, సజీవ సమాధి ఘట్టం, పల్లకి సేవ వంటి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం సుమారు 1000 మంది భక్తులకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల ను తహసిల్దార్ జి వివేక్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, దేవాలయం అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల చారి, మోత్కూరి రవి, ఇంద్ర చారి, ప్రభాకరాచారి, తహసిల్దార్ జి వివేక్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, రూరల్ ఎస్సై సురేష్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ బుచ్చయ్య, బసవ పాత్ర తిరుపతి, మొగులూరు సీతారామ చారి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, పులివందుగ మధు, సుంకర తిరుమలాచారి, కే సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, రవి నాయక్, రాఘవాచారి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు నా సెల్యూట్ - ఆళ్ల మురళి



**చుంచుపల్లి , సూర్య (మేజర్ న్యూస్)**- భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. ఏనాడు అనవసరంగా భారతదేశం వేరే దేశాలపైకి దాడి చేయలేదని అదే సమయంలో మన దేశంలో అమాయకుల పట్ల ముష్కరులు చేసే దాడులకు ధీటైన సమాధానం ఇవ్వడంలో వెనుకడుగు వేయదన్నారు. భారతదేశం మౌనంగా ఉందంటే అది బలహీనత కాదని మన సహనమన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇది గట్టి హెచ్చరిక అన్నారు.

# ఎస్సీ కులాలకు ప్రభుత్వం రాజ్యాంగపరమైన హక్కులు అమలు చేయాలి

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)**- ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన హక్కులు అమలు చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల తాహసిల్దార్ ఎంవి ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం శ్రీనివాస్ ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేదలైన ఎస్సీ కులాలు హక్కుదిక్కు లేకుండా జీవిస్తున్న వారిని ప్రజాపాలన ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి ఒకే విధంగా చేయాలని కోరారు.ఎస్సీ రైతుల సాగు భూములకు,పోడు భూములకు ఆంక్షలు లేకుండా భూభారతి చట్టం ద్వారా హక్కు పత్రాలు ఇచ్చి రైతు భరోసా రైతు బీమా రైతు రుణం అమలు చేయాలని, జడ్పిటిసి,ఎంపీటీసీ స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని మండల తాసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఇనుముల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు నరాల రాజేష్,కుమ్మరి సమ్మయ్య, బోడ నాగేశ్వరరావు, కీసరి దుర్గయ్య, గోగు సమ్మయ్య, సల్లూరు ముత్తయ్య, గిద్ద చిన్న రాములు, కీసరి ఎల్లమ్మ, జాడి తిరుపతమ్మ, సమ్మక్క, గోపి సమ్మక్క, దొడ్డి సావిత్రి, గిద్ద చిన్న వెంకన్న, కందె నరసింహారావు, కొండకర్ల ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలలో సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 93% ఉత్పత్తి

**జీఎం ఎం. షాలెం రాజు**




**కొత్తగూడెం సింగరేణి సూర్య,(మేజర్ న్యూస్)**- కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 13.07 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.09 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 93% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగింది. అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి తేదీ.05.05.2025 వరకు 14.57 లక్షల టన్నులకు గాను 14.35 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 98 శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించడం జరిగింది. రోడ్డు, రైల్ ద్వారా 13.76 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది. అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి తేదీ 05.05.2025 వరకు 16.12 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినట్లు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు తెలియజేసారు. కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 650 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగింది. అలాగే70 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి భృతి మంజూరు చేశారు. గత ఆర్థిక సంవత్సరం(2023-24) లో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 347 దరఖాస్తులకు గాను 299 మందికి ఇంటి రుణంపై వడ్డీని ఇవ్వడం జరిగింది. మిగిలిన 33 మందికి సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. అదే విధముగా ఇంటి రుణంపై వడ్డీ కొరకు నూతనంగా 15 మందికి మంజూరు పత్రాలు అందించడం జరిగింది.

# తలసేమియా పిల్లలకు అండగా ఉందాం..

## – గ్రామాల్లో, పట్టణాల్లో హెచ్‌బీఏ2 టెస్ట్‌లు నిర్వహిస్తున్నాం,-సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య





ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్): 'తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు తల్లిద ండ్రులతో పాటు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అం డగా ఉంటాయి, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దు.. ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అంది స్తాం' అని డీఎంహెచ్‌ఓ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే పిల్లలు ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతోపాటు గ్రామాలు,పట్టణాల్లో తలసేమియాతో బాధపడే వారు ఎంతమంది ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియా పిల్లలను చూస్తుంటే ఆనందంగా ఉందని, తాను 2018%-%19 ఏడాదిలో చూసిన పిల్లలు ఎదిగారన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురి కావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎస్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనసును చాటుకుంటుందన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్య మవుతానని తెలిపారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్‌ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి మందిరం 16వ వార్షికోత్సవంలో పాల్గొన్న

## :-పొంగులేటి సుధాకర్ రెడ్డి





వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా శాస్త్రా నగర్ లోని శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రం షిరిడి సాయి మందిరం 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు వార్షికోత్సవ కార్యక్రమానికి సాయి బాబా దేవాలయం నిర్మాణ దాత బిజెపి జాతీయ నాయకుల పొంగు లేటి సుధాకర్ రెడ్డి పొంగు లేటి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథు లుగా హాజరై ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు ఈ సంద ర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం లోని సాయి బాబా దేవాలయం నిర్మించి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండా లని ప్రధాని మోడీ సారధ్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత దేశ సైనికులు చేస్తున్న యుద్ధం విజయవంతం కావాలని వారికి మనోధైర్యం కల్పించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావు రి వెంకటేశ్వరరావు నిర్వాహకులు పెనుగొండ రామారావు రంగా జనార్దన్ పొంగులేటి మహేందర్ రెడ్డి ప్రభాకర్ రావు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో పొలం లో విద్యుత్ షాక్ కు గురి కావడంతో ఒక మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది . దీనిపై సత్తుపల్లి పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో సత్తుపల్లి మండలం కృష్ణాపురానికి చెందిన భూక్య బేబీ అను ఆమె తన గేదెలు కాసుకుంటూ కృష్ణాపురం సమీపంలోని రాధా బాబు వరి పొలంలోనికి వెళ్ళగా అక్కడ కరెంటు తీగలు కిందికి జారి సుమారు 5 అడుగుల ఎత్తులో ఉండగా అది గమనించ కోకుండా బేబీ దుగము పై నడుచుకుంటూ వెళు తుండగా ఆమె తలకు కరెంటు తీగలు తగులుట వలన ప్రమాదవ శాత్తు కరెంటు షాక్ కి గురి అయి అక్కడికక్కడే చనిపోయింది ఇట్టి మృతురాలు బేబీకి వివాహం కాలేదు. మృతురాలు అన్న భూక్య సురేష్ ఇచ్చిన ఫిర్యాదు పై జి ప్రతాప్ రెడ్డి ఏ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు రైతు గుర్తింపు కార్డుల గురించి అవగాహన సదస్సు

## టి. కరుణ శ్రీ (డివిజన్ వ్యవసాయ సంచాలకులు)



వైరాసూర్యమేజర్ న్యూస్:- వైరా మండలంలోని తాటిపూడి మరియు గొల్లపాడు గ్రామాలలో బుధవారం వైరా డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు టి. కరుణశ్రీ, మరియు వ్యవసాయ అధికారి మయాన్ మందు ఖాన్, పర్యటించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియ అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతున్నందున తాటిపూడి మరియు గొల్లెన పాడు గ్రామాల్లోని రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది, గ్రామంలోని రైతులందరూ తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డు కొరకు ఏ ఈ ఓల వద్ద నమోదు చేయించుకోవాలని వారు సూచించారు, అదేవిధంగా వానకాలం పంట కాలం సమయం దగ్గర పడుతుండటంతో ఈ సమయం రైతులందరూ పంట పొలాల్లో లోతు దుక్కులు చేసుకోవాల్సిందిగా దాని వలన పురుగు లార్వాలు భూమి పొరల్లో ఉన్నవి బయటికి రావడం జరుగుతుంది, వేసవి ఉష్ణోగ్రతలకు అవి నాశనం అవుతాయని తద్వారా తదుపరి పంటకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడవచ్చని తెలియజేసినారు, అదేవిధంగా పచ్చిరొట్ట పంటలైన జీలుగు, పెసర, జనుము, మొదలైనవి వేసుకోవడం వలన భూమి యొక్క సాంద్రత పెరుగుతుందని వివరించారు, ఈ కార్యక్రమంలో భూసార పరీక్షలు చేయించుకోవడం వలన పోషక పదార్థాల స్థాయిని తెలుసుకోవచ్చునని దానికి అనుగుణంగా రైతులు ఎరువులను ఉపయోగించుకోవచ్చునని తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో తాటిపూడి రైతులు సంపసాల శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటేశ్వర రావు, బట్ట పెద్ద భద్రయ్య కిలారు శ్రీనివాసరావు జివ్వాజి నాగేశ్వరరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ సాదిక్ అలీ సేవలు అభినందనీయం..

## -మైనార్టీలను చైతన్య పరిచే కార్యక్రమాలు భేష్...

## -"బీఎండబ్ల్యూ ఓ. పురేందర్.



ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ద్వారా ప్రజలలో చైతన్యవంత మైన కార్యక్రమాలను నిర్వహి స్తూ.. ముందుకు వెళుతున్న సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ సేవలు అభినందనీయమని డి.ఎం .డబ్ల్యు.ఓ. పురేందర్ అన్నారు...బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల సంస్థ జాతీయ కార్యాలయంలో జరిగిన నూతన కమిటీ అభినందన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.. మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సాదిక్ అలి సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం సంస్థ ఫౌండర్ సాదిక్ అలీ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణను జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహిస్తూ.. పిల్లలకు ఉన్నత విద్యా బుద్ధుల శిక్షణ అంశంలో ప్రత్యేక శ్రద్ధను తీసుకొని పిల్లల భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తున్న జిల్లా అధికారి పురేందర్ అని ఆయన సేవలను సాదిక్ అలి కొనియాడారు. సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన కమిటీ సభ్యుల సమక్షంలో అధికారి పురేందర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.. తొలుత మైనారిటి గురుకుల పాఠశాల ఖమ్మం 2025 - 26 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం కోసం లాటరీ పద్ధతి ద్వారా ఎంపికల నిర్వహన అంశంలో భాగంగా సయ్యద్ సాదిక్ అలి ద్వారా లాటరీ కాయిన్ ఎంపిక ద్వారా విద్యార్థుల ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు..

# భారత సైన్యానికి ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు

## -తెలియజేసిన లింగాల రవికుమార్



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ పాకిస్తాన్ లో ఉన్న మానవ మృగ టెర్రరిస్టులను హత మారుస్తున్న భారత సైన్యానికి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అభినందనలు తెలియజేశారు అన్యాయంగా అమా యకుల ప్రాణాలను తీస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాద టెర్రరిస్టులను పూర్తిగా హతమార్చాలని ఈ సందర్భంగా భారత సైన్యానికి ప్రభుత్వానికి లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు దేశ ప్రజలంతా భారత సైన్యానికి ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారని రవికుమార్ తెలిపారు

# పోలీస్ సిబ్బందికి ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (AMBIS) శిక్షణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (AMBIS) అనేది నేరం జరిగిన ప్రదేశాల నుండి నేరస్థుల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మరియు ఐరిస్ స్కాన్ డేటా ఆధారంగా నేరాలను గుర్తించడానికి ఒక అధునాతన నేర గుర్తింపు వ్యవస్థ అని క్లూస్ టీమ్ ఇన్స్‌పెక్టర్ నరేష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి AMBIS యొక్క సాంకేతికత పరిజ్ఞానాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఫింగర్-ఇంప్రెషన్ మరియు పామ్-ప్రింట్ ముద్రలను ఉపయోగించి నేరస్థులను గుర్తించడానికి తెలంగాణ పోలీసులు AFIS (ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్) ను ఉపయోగిస్తున్నారు. కొత్త క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) యాక్ట్, 2022 అమలులో భాగంగా, తెలంగాణ పోలీసులు తన సాంకేతికతను ఆటోమేటెడ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (అంబిస్) కు అప్‌గ్రేడ్ చేశారని తెలిపారు. బయోమెట్రిక్ డేటా



సేకరణ యొక్క పరిధిని విస్తరించి, ఇందులో ఐరిస్, ముఖం, పాద ముద్రలు, భౌతిక కొలతల నిల్వ (ఎత్తు మరియు బరువు), సంతకాలు మరియు చేతివ్రాతలు గుర్తించటం జరుగుతుంది. పోలీసు పెట్రోలింగ్ బృందం మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ఉపయోగించడం ద్వారా



అనుమానితుడికి నేర చరిత్రలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే నిర్ధారించగలదని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు, ఈ విధానం 100% ఖచ్చితత్వంతో నేరస్థులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు.

## అకాల వర్షాలకు అల్లాడుతున్న ధాన్యం రైతులు

**-కాటాలు వేసిన బస్తాలు తరలింపు లేదు**

**-ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**ుతెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

అకాల వర్షాల తో ధాన్యం రైతులు అల్లాడుతున్న ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం వైరా మండలం లో ఈదురు గాలులతో వచ్చిన వడగండ్ల వానతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , రైతు ప్రముఖులు చింత నిప్పు మురళి మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్ లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల, ధాన్యం ఆరబెట్టే డకా వర్షం నీరు బయటకు పోయే అవకాశం లేక ధాన్యం మొత్తం తడిసి పోయింది అన్నారు, అనేక సంవత్సరాలు నుంచి మార్కెట్ అధికారులు దృష్టి కి తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోయింది అన్నారు గోల్లెన్ పాడ్ ,అష్ణగుర్తి కొనుగోలు



కేంద్రాల్లో గన్ని సంచులు లేక ధాన్యం బస్తాలు కటాల సకాలంలో కావడం లేదు అన్నారు, కటాల అయిన బస్తాలు మిల్లులకు తరలింపు లేక భారీ ఈదురు గాలులతో వచ్చిన వర్షం కు తడిసి పరిస్థితి ఏర్పడింది అని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు, రైతులు, హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి,మాడపాటి మల్లిఖార్జున్, మాడపాటి వెంకట్,, సామినేని గోవిందరావు, అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ళ శ్రీనివాస్ ,కొణిదెన రాజేంద్ర ప్రసాద్, ధర్మారావు, నల్లమోతు రాజా బాబు , ప్రసాద్, కృష్ణ, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలి

**– వరంగల్ క్రాస్ రోడ్ సిపిఐ శాఖ డిమాండ్**

**– పరిస్థితిని పరిశీలించి బాధితులకు పరామర్శ**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల డిబిఆర్ నగర్-2,3లోని కాలనీలను అక్కడి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వర్ష బీభత్సంతో కలిగిన నష్టాన్ని బాధితుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే రవి అనే వ్యక్తి ఆటో డ్యామేజ్ కావడంతో పరిశీలించారు. ఎక్కువ శాతం నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న రేకులు గాలి వేగానికి లేచిపోయి నష్టం వాటిలినట్టుగా బాధితులు గోడును వివరించారు. ఈ పరిస్థితులపై సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఎదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్కో ఏ ఈ జిల్లా ప్రభాకర్ రావును కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వం నుంచి బాధితులకు జరిగిన నష్టానికి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిపిఐ పార్టీ తరఫున అండగా ఉంటామని బాధితులకు భరోసాని కల్పించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు దండి రంగారావు, అశోక్ రెడ్డి, లగిశెట్టి రమేష్, బూరెల శ్రీను, మేళ్లచెరువు గురవయ్య, కాలనీల సిపిఐ సభ్యులు పాల్గొన్నారు.



## అగ్ర స్థానంలో మహిళల విజయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రాజెక్ట్ పెనుబల్లి మండలం ఎసిడిపి మెహ్రూనీస మాట్లాడుతూ విద్య వైద్య క్రీడారంగం తదితర అన్ని రంగాల్లో మహిళలు సాధించే విజయాలు అగ్రస్థానంలో ఉన్నాయని అన్నారు. న్యూ బోర్న్ బేబీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామంలో కొలకాని సుకన్య శ్రీకాంత్ దంపతుల గృహంలో నిర్వహించిన మా ఇంటి మణిదీపం కార్యక్రమం బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించి స్వీట్ బాక్స్ ప్రశంసా పత్రం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సుజాత, హెల్పర్ సెక్రెటరీ రాజేష్, ఏఎన్ఎం ఆశా వర్కర్స్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏసిపి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళు లర్పించిన డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

హనుమకొండ ఏసిపి బానోత్ నందిరామ్ మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) అనారోగ్యంతో బుధవారం నాడు వారి స్వస్థలం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని, వారి కుమారులు భాను శ్రీను బానోత్ రాములు బానోతు లచ్చిరాం, బానోత్ నందిరాం ల కుటుంబాలను ప రామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు. కన్నతల్లి లేని లోటు కుటుంబానికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని మల్లి బాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహా నాయక్, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బానోతు లచ్చిరాం, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, భూక్యా వీరన్న, ధరావత్ రవి, బానోత్ లక్ష్మ, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు/.


## సర్టిఫికెట్స్ పోయినవి

శీలం రామ్మోహన్ రెడ్డి S/O నర్సిరెడ్డి. బనిగండ్లపాడు. ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా, అను నా టెన్త్ క్లాస్ మెమో, ఇంటర్మీడియట్ మెమో కవర్లో పెట్టుకొని **2/05/2025**న బనిగండ్లపాడు నుండి ఎర్రుపాలెం మీసేవ కేంద్రం దగ్గరకి బైక్‌పై వెళుతున్న సందర్భంలో నా సర్టిఫికెట్స్ పోయినవి. కావున నా సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింద నెంబరును సంప్రదించండి. **9381536678.**

# ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణి దీపాలు.......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా ప్రభుత్వ కృషి**

**-ఆడపిల్లలకు మగవారితో సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి**

**-రఘునాథపాలెం మండలం జింకలతండా గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**










**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణి దీపాలని, ఆడపిల్లల సంరక్షణ భాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తాంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండలం జింకలతండా గ్రామంలో బేగం కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. బేగం షరీఫ్ దంపతులకు 25 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని లాలిస్తూ పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. కలెక్టర్ ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు అని, ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధి పదంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని, మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఆడబిడ్డలను గొప్ప స్ధానంలో ఎదిగేందుకు, ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయిలు కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ అన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దారు లూథర్ విల్సన్, ఎంపీడివో అశోక్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, ఆంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం,-కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం**

**-లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి,-రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి తుమ్మల**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు.విద్యతోపాటు క్రీడలను కూడా



ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు.కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించు కుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు.అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు.అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేట-బల్లెపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆయా బదిలీపై విచారణ చేపట్టిన ఐసిడిఎస్ పిడి

## -ఆయా ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన స్వర్ణలత లెనిన





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు గ్రామపంచాయతీ అంగన్వాడి 4వ సెంటర్ కు బూరం వరలక్ష్మి బదిలీపై వచ్చారు. అంగన్వాడి సెంటర్ కు బదిలీపై వచ్చిన వరలక్ష్మి వెంగన్నపాలెం గ్రామపంచాయతీకి చెందిన ఆయా అని, ఆమె అక్రమంగా జూలూరుపాడుకు బదిలీ చేశారని కోయ కాలనీకి చెందిన గిరిజన మహిళలు విచారణ చేపట్టవలసిందిగా కలెక్టర్ కార్యాలయ ంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఐసిడిఎస్ పిడి స్వర్ణలత లెనినా బుధవారం విచారణ చేపట్టారు. అంగన్వాడి సెంటర్ 4 వద్దకు అంగన్వాడి ఆయాను పిలిపించారు. ఆయా వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన అనంతరం పిడి లెనినా విలేకరులతో మాట్లాడుతూ వరలక్ష్మి జూలూరుపాడు గ్రామపంచాయతీ కోయ కాలనీ స్థానికురాలు ఆధార్, రేషన్ కార్డు,ఏజెన్సీ సర్టిఫికెట్ జూలూరుపాడు కోయ కాలనీ చిరునామాతో పొంది ఉందని, సదరు ఆయా వెంగన్నపాలెంలో ఉంటుంన్నట్లు ధ్రువీకరణ పత్రాలు పొంది అక్కడ ఉద్యోగం సంపాదించి అంగన్వాడి ఆయాగా విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపట్టడంతో జూలూరుపాడు అంగన్వాడి సెంటర్ 4లో ఆయా పోస్టు ఖాళీ ఉండటంతో జూలూరుపాడు లో ఉంటున్నట్లుగా పాత ధ్రువీకరణ పత్రాలు ఉంచి బదిలీ చేయించుకున్నారని విచారణలో గుర్తించడం జరిగిందన్నారు. ఆమెవద్ద వెంగన్నపాలెం,జూలూరుపాడు గ్రామాలకు స్థానికత చిరునామా పత్రాలు ఉన్నాయని తెలిపారు.ధ్రువీకరణ పత్రాలను స్థానిక రెవెన్యూ కార్యాలయానికి పంపి విచారణ జరిగేలా ఆదేశిస్తామన్నారు. అంగన్వాడి ఆయా బదిలీ ప్రభుత్వ జీవో కు అనుగుణంగానే జరిగిందని ఐసిడిఎస్ పీడీ స్వర్ణలత లెనినా చెప్పారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో నిర్మాణం చేపట్టిన ఇంకుడు గుంటలను లెనినా పరిశీలించారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 2060 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 1899 ప్రభుత్వ, ఫ్రీ రెంట్ అంగన్వాడి సెంటర్లను గుర్తించామని,1710 కేంద్రాల్లో ఇంకుడు గుంటలను పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గ్రామస్తుల సహకారంతో ఇంకుడు గుంటలు తీయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1138 అంగన్వాడి సెంటర్లలో ఇంకుడు గుంటలు పూర్తయ్యాయని చెప్పారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఉన్న 67 సెంటర్లలో ఇప్పటికే 7 సెంటర్లలో స్వచ్ఛందంగా ఇంకుడు గుంతలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్లో కనీసం 10 మునగ మొక్కలను నాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని లెనినా అన్నారు. ఈ కార్యక్రమంలో చండుగొండ సెక్టార్ ప్రాజెక్టు సిడిపిఓ సలోమి,పాల్వంచ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, జూలూరుపాడు అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదొడ్డా భాస్కరరావు

## -నిరుపేదలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయించడంలో ప్రత్యేక శైలి

## -గ్రామ ప్రజలు సీఎంగా పిలుచుకునే భాస్కరరావు

## -నాడు టిడిపి నుండి నేడు కాంగ్రెస్ వరకు ప్రజాసేవకు అంకితం



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – రాజకీయాలు చేయడం ఎత్తు అయితే... రాజకీయాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించడం ఒక మార్గం గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగే మహానుభావులు చాలా అరుదుగా ఉంటారు. ఈ కోవకు చెందినవారే ఆ గ్రామ ప్రజలు ( సీఎం) గా పిలవబడే దొడ్డా భాస్క రరావు. మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డా భాస్కరరావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత టిడిపి వ్యవ స్థాపకులు నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ప్రజలు మన్ననలు పొందారు. ప్రజల సంక్షేమం కోసం ఎంతటి వారినైనా నిలదీసే మనస్తత్వం కలిగిన భాస్కరరావు ఆయన పుట్టి పెరిగిన మొద్దులగూడెం గ్రామంలోనే కాక మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు వృద్ధాప్య, వితంతు, వికలాంగులు పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం, అనారోగ్య సమస్యలు ఉన్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి, లాంటి సంక్షేమ కార్యక్రమాలను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లి అర్హత కలిగిన నిరుపేదలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయించడంలో ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్నారు. ఏ పార్టీలో పనిచేసిన ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు సాగుతూ ఆయనను నమ్ముకున్న ప్రజల కోసం , నమ్ముకున్న పార్టీ కోసం శ్రమించే తత్వం కలిగిన భాస్కరరావును ఆ గ్రామంలో ఎటువంటి చిన్న సమస్య వాటిల్లిన తక్షణమే సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో, ప్రజా ప్రతినిధులతో సున్నితంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించటమే ధ్యేయంగా ముందుకు సాగటం ఆయన స్టైల్. ఈ క్రమంలోనే ఆయన తండ్రి స్వాతంత్ర సమరయోధులు దొడ్డా వెంకటయ్య అడుగుజాడలలో నడుస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారు. ఈ దిశలోనే ఆధ్యాత్మికంలో మొద్దులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న ఏ కులపోతమ్మ తల్లి ఆలయానికి చైర్మన్ గా పనిచేసి ఆలయ అభివృద్ధి కోసం కృషిచేసిన ఆయన సేవలు అమోఘం. సీఎంగా పిలవబడే దొడ్డా భాస్కరరావు రాజకీయాలలో పలు ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆశిద్దాం.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు పరిశీలన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇండ్ల ప్రదేశాన్ని కల్లూరు ఆర్డీవో రాజేందర్ బుధవారం తనిఖీ చేపట్టారు. పెనుబల్లి మండలంలోని రామచంద్రరావు బంజర్, కుప్పెనగుంట్ల, కేడబ్ల్యూ చౌడవరం, తాళ్లపద్ద గ్రామాలలో ని ఇంద్రమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులను పరిశీలించారు. ఇద్దరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల అర్హతలను వివరాలను సేకరించి తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ లబ్ధిదారులకు నేడే మెప్మాలో ఇంటర్వ్యూలు- కమిషనర్ శ్రీకాంత్



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– రాజీవ్ యువ వికాసం పథకం క్రింద తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణముల కొరకు దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు 8 -5 -2025 తేదీన సిఆర్పి బిల్డింగ్ మాబడి చెట్ల బడి వద్ద గల మెప్మ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని బుధవారం ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకరులు,కమిటీలో గల అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయుటకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించబడునని కమిషనర్ తెలిపారు. ఇల్లందు పట్టణంలోని దరఖాస్తు లు సమర్పించిన అభ్యర్థులు సంబంధిత వర్జినల్ సర్టిఫికెట్లతో ముఖాముఖి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. గురువారం ఉదయం 11గంటలకు ఉదయం నుండి సిఆర్పి బిల్డింగ్ మామిడి చెట్ల బడి దగ్గర తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అభ్యర్థులు హాజరు కాగలరని తెలిపారు. మిగతా కార్పొరేషన్ అభ్యర్థులకు తదుపరి ఇంటర్వ్యూలు నిర్వహించబడునని తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి దర్శనానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి నేడు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి ఉదయం 7:30 గంటలకు రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జమలాపురం స్వామి వారిని దర్శనానికి వచ్చు సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు యువజన సంఘాలు, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు , పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మా ఇంటి మణిదీపం'లో దంపతులకు సన్మానం

## -ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

## -మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్



మధిర, సూర్య మేజర్ న్యూస్: మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా మధిర లడక బజార్ నందు షేక్ సుభాని కరిష్మా దంపతులను బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ లు సన్మానించి స్వీట్ బాక్సు సాల్వాతో సత్కరించి సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ%ొ%ఆడపిల్ల పుట్టటం అదృష్టమని మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుంటున్నారన్నారు. ఆడపిల్ల జన్మిస్తే భారంగా భావించకుండా బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్‌ను కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి సూపర్వైజర్లు కె.జ్యోతి కుమారి టి.సుజాత కుమారి పి.అన్నపూర్ణ ,జె సత్యవతి వార్డు ఆఫీసర్ షేక్ గౌషాబేగం.ఆశ వర్కర్ ముంతాజ్ ఏఎన్ఎం వై లక్ష్మి . హెల్త్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి లంకా కొండయ్య మరియు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# వీకే వర్క్‌షాప్‌లో కార్మిక సమస్యలు పరిష్కరించాలి



డీజీఎం శ్రీకాంత్‌కు మెమొరాండం అందచేసిన ఏఐటీయూసీ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** వీకే వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) శ్రీకాంత్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతెర్ల రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లోని కార్మికుల సమస్యలపై పిట్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించిన పలు అంశాలను డీజీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, తీవ్రమైన వేసవి దృష్ట్యా వర్క్‌షాప్‌లో సౌకర్యాలు మెరుగుపరిచే వరకు కార్మికులకు ప్రీ–షిఫ్ట్ ఇవ్వాలని, కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. వర్క్‌షాప్‌లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్థానిక కార్మికులతోనే టెండల్ టెండాల్ సూపర్వైజర్ ఖాళీలను భర్తీ చేయాలని, అదే పద్ధతిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న టెండల్ పోస్టులను భర్తీ చేసి స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వేసవిలో వర్క్‌షాప్ నుండి సత్తుపల్లి వెళ్లే కార్మికుల కోసం ఏసీ సౌకర్యం ఉన్న వాహనాన్ని ఏర్పాటు చేయాలని, బైక్ స్టాండ్ సౌకర్యం కల్పించాలని, గుండె జబ్బులు , వివిధ ఆరోగ్య కారణాల వల్ల శాస్త్ర చికిత్సలు జరిగి సర్వీస్ దగ్గరపడి విధిలేని పరిస్థితుల్లో ఫిట్ ఫర్ సర్ఫెస్ గా మారి వయోభారంతో పనులు చేసుకుంటున్న సీనియర్ కార్మికుల మీద పని భారం తగ్గించాలని బరువు గల వస్తువులు ఎత్తడానికి ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, క్యాంటీన్ సౌకర్యాన్ని క్యాంటీన్ కార్మికులకు, అప్రెంటిస్‌లకు డీఎల్ఆర్ కార్మికులకు అందేలా చూడాలని కోరారు. కొత్త క్యాంటీన్‌ను నిర్మించి అక్కడి నుంచే జీఎం ఆఫీస్, ఆర్‌సీహెచ్‌పీ, ఎస్%డ%పీసీ తదితర విభాగాలకు ఆహారం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు డీజీఎంకు మెమొరాండం అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం శ్రీకాంత్ తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతెర్ల రాములు, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, పిట్ కమిటీ సభ్యులు ఆది రాజేందర్, కరుణాకర్, గౌరీ వరప్రసాద్ పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కు పాదం

**అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి**

**ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు**

**మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి**

**సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**

**ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం**

**సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని ఈనెల 6వ తేదీన అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన, ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ. 10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అనాధ శరణాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమం, సత్య సాయి అనాధ శరణాలయం, సఖి సెంటర్ ను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి అనాధ పిల్లలకు, వృద్ధులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకులను ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, రిజిస్టర్‌లను పరిశీలించారు.




# వృత్తి శిక్షణాధ్యాపకులకు గౌరవ వేతనం అందజేసిన జీఎంకిరణ్ కుమార్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వివిధ సింగరేణి కాలనీల సేవా సెంటర్ లలో నిర్వహించిన వృత్తి విద్యాకోర్స్‌ల శిక్షణాధ్యాపకులకు బుధవారము సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ,సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తన ఆఫీస్ ఛాంబర్‌లో గౌరవ వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి గృహిణులకు మరియు పరిసరప్రాంత మహిళలకు ఎన్నో వృత్తి విద్యాకోర్స్ లు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదనీ, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని సుజాతనగర్, హనుమాన్ బస్తి, సింగరేణి హై స్కూల్, హనుమాన్ బస్తి, ఎండి క్వార్టర్స్ లోని మహిళలకు మగ్గం, టైలరింగ్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చిన పి.సుజాత, ఏ.ఇందిర, టి.పద్మావతి, ఎస్‌కే.రహిమున్నీస, బి.సాయి హర్షిణిలకు చెక్కుల రూపంలో పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ అహ్మద్ షరీఫ్, శిక్షణాధ్యాపకులు పాల్గొన్నారు.

# సమ్మెలో అందరూ పాల్గొనాలి

**ఈనెల 20 సమ్మె జయప్రదం కోసం విస్తృత ప్రచారం**





**కొత్తగూడెం సింగరేణి సూర్య,(మేజర్ న్యూస్)–** ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు , అన్ని విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు పాల్గొననున్నారని, ఈ సమ్మె సందర్భంగా కార్మిక వర్గం చేస్తున్న డిమాండ్ల పరిష్కారం కోసం వివిధ సంస్థల యజమానులు సహకరించాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె నోటీసులను కాంట్రాక్టర్ లకు, సూపర్ వైజర్లకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను కాలరాస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. అనేక సంవత్సరాల నుండి కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటాలు వల్ల కార్మిక చట్టాలను రూపొందించుకొని హక్కులు సాధించుకున్నామని వారన్నారు. అట్టి హక్కులను మళ్లీ తిరగరాస్తు 28 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించే వేసే విధంగా నేటి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారన్నారు . ఒకవైపు ధరలు 400 శాతం పెరిగాయని అందుకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మిక వేతనాలు రోజు రోజుకు దిగజారిపోయి బానిస బతుకుల్లాగా తయారయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు శక్తి పడిపోయి బ్రతుకు బండి లాగ లేని స్థితికి దిగజారిన కార్మిక వర్గం ఒక్క తాటిపైకి వచ్చి మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మల్లెల రామనాథం,భూక్య రమేష్, పెద్దబోయిన సతీష్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిఎం కిరణ్ కుమార్‌ను సన్మానించిన బీసీ అండ్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్



**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ హెడ్ ఆఫీస్ లో బీసీ అండ్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ పర్సనల్ వెల్ఫేర్ సి ఎస్ ఆర్ జీవి కిరణ్ కుమార్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసెంట్ ఓబీసీ వెల్ఫే అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ రమేష్ ,చీఫ్ లైసెన్స్ ఆఫీసర్ పి హరి శంకర్, లైసెన్ ఆఫీసర్ పి వీరభద్రరావు, ఏజీఎం కొండాపూర్ గ్రూప్ ఆఫ్ మైండ్స్, మణుగూరు, బీసెంట్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వి. శ్రీనాథ్, డీజీఎం సీఎంసీ ర్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు, సతీష్, బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కిరణ్ పర్సనల్ మేనేజర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సెంట్రల్ కమిటీ మెంబర్స్ చింతకింద శ్రీనివాస్, పి శంకర్, కే శ్రీనివాసరావు, బ్రాంచ్ కమిటీ సభ్యులు రామచందర్, రామకృష్ణ, రాము, నిషా ప్రియాంక లిఖిత స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ రిపేర్ చేపించాలి

### సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కీ బాలరాజు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ రిపేర్ చేయించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ కి ఒక రోగిని వైద్య నిమిత్తం తీసుకెళ్తే డాక్టర్లు చూసి ఎక్స్రే తీయాలని చెబుతూ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ పనిచేయడం లేదని తెలియజేశారని అన్నారు. పేదలు డబ్బులు వెచ్చించి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లే స్తోమత లేక ప్రభుత్వ హాస్పిటల్కి వస్తున్నారని అలాంటి వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ పని చేయకపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని తక్షణమే ఎక్స్రే మిషన్ రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ నర్సింగ్ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సరైన సౌకర్యాలు కల్పించకపోతే హాస్పిటల్ కి వస్తున్న ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

### ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థఅయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ లొ పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు యండి రజాక్ పేర్కొన్నారు బుధవారం సివిల్ డిపార్ట్మెంట్ పి ట్ సెక్రటరీ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తొలుత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదరు కార్మికులతో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.ఈ సమావేశంలో భాను కమల్,రహీం పాషా,రగనేని, ఏడుకొండలు,సాధనదం, విజయ ఫిట్టర్, వై శ్రీను, మోయిద్దీన్, వెంకస్వామి, తెనుగు వెంకటేశ్వర్లు, జల్లి కిరణ్ కొమురయ్య, లెలిన్ బాబు, కుమార స్వామి, దాసరద్, సోపరి శివ, శ్రీపాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరి చేయాలి

### ఆదివాసీ గూడేల్లో మౌలిక వసతులు కల్పించండి

### గిరిజనుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- రెండు దశాబ్దాలకుపైగా పెనగడప అటవీ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి పరిధిలోని పాలవాగు, జగ్గారం, మర్రిగూడెం, గడ్డిగుట్ట ఆదివాసీ గ్రామాల ప్రజల సమావేశం బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా వలస ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాలనుంచి దశాబ్దాల క్రితం గిరిజన ఆదివాసీలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, వీరికి రెవిన్యూ శాఖా ద్వారా ధ్రువీకరణ పత్రాలు జారిచేయండంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. జిల్లాలో 150కి పైగా ఆదివాసీ గూడేలు ఉన్నాయని, వీరిని స్థానికులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని, వీరు విదేశీయులు కాదన్నారు. ఆదివాసీ గ్రామాల్లో వారికి కావాల్సిన త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు వైద్య సదుపాయం అందుబాటులోకి తెచ్చేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నేదాల సుధాకర్, కట్టా ఉదయ్, మన్నే వీరభద్రరావు, లక్ష్మణరావు, మన్నే మనోజ్ కుమార్, ఆదివాసీలు ముడివి భీమా, ముడివి చుక్కయ్య, చోడేమ్ భీమా, బాలరాజు, కొమరం భీమా, పద్దం నంద, పొదెం చందు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ

### ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు'



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ప్రాంత సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల,సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణ కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు బుధవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, శంషాబాద్, హైదరాబాద్ సహకారంతో మొత్తం 08 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని ఇందులో డ్రైవాల్ ,ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (డ్రాఫ్ట్ మెన్, సివిల్)/ డిప్లమా, (సివిల్), వెల్డింగ్, ఫాబ్రికేషన్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (ట్రేడ్స్ మెన్ (వెల్డర్/ఫిట్టర్/ ఎలక్ట్రిషన్), ఆటోమొబైల్స్, టూ వీలర్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (మోటర్/ డీజిల్ మెకానిక్), ఎక్స్ వేటర్ ఆపరేటర్ విద్యార్హత డిప్లమా/ఐటిఐ, ఫుడ్, బివరేజ్ సర్వీస్ అసిస్టెంట్ - విద్యార్హత ఇంటర్ పాస్, ఆఫీస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ - విద్యార్హత గ్రాడ్యుయేట్ గర్ల్స్, ఫీల్డ్ టెక్నీషియన్ - ఎయిర్ కండీషన్ - విద్యార్హత ఐటిఐ/డిప్లమా, ఎలక్ట్రికల్, హౌస్ వైరింగ్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (ఎలక్ట్రిషన్) తెలిపిన కోర్సులకు దరఖాస్తులను కోరడమైనది అని తెలిపారు. కోర్స్ ల కాలపరిమితి ఒక్క నెల, రెండు నెలల వరకు వారి ఎంచుకున్న కోర్సు బట్టి ఆన్ జాబ్ ట్రైనింగ్ ఇవ్వబడునని తెలియజేశారు. ఒక్కొక్క బ్యాచ్కు 30 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 28 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువతి, యువకులు తమ దరఖాస్తులను ఈనెల 31వ తేదీ లోపు వారి దరఖాస్తుల తో పాటు మూడు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యా అర్హత సర్టిఫికెట్స్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (యం.వి.టి.సి) కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేశారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మొబైల్ నెంబర్ 9866117145 ను సంప్రదించగలరు. కావున ఇట్టి అవకాశాన్ని కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి పరిసరప్రాంతాల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తెలియజేశారు.

# లేబర్ కోడులు రద్దు చేయాలి






### విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

### ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె జయప్రద చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి

### ఈపీఎఫ్ టు జిపిఎఫ్ అమలు చేయాలి

### యూఈఈయు ఎన్పిడిసి ఎల్ కంపెనీ జనరల్ సెక్రటరీ బొల్లి వెంకటరాజు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక వ్యతిరేక లేబర్ కోడులు రద్దు చేయాలని, విద్యుత్ సంస్థలను ప్రైవేటుకరించే 2020 నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో విద్యుత్ రంగా ఉద్యోగులందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రధాన కార్యదర్శి బొల్లి వెంకటరాజు విజ్ఞప్తి చేశారు .తెలంగారాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యుఈఈయు-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పని చేసి మరణించిన స్వర్గీయ కిరణ్ ఆరో వర్ధంతి సభ సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించటమే కిరణ్ కి ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల పాలిట ఉరితాళ్ళుల్లోని విమర్శించారు .దేశవ్యాప్తంగా 2020 విద్యుత్ చట్టం రద్దు కోసం పంజాబ్ , ఉత్తరప్రదేశ్, గుజరాత్, కాశ్మీర్ తదితర రాష్ట్రాల్లో విద్యుత్ ఉద్యోగులు,కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించి విజయం సాధించారని అదే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాలరాస్తున్న లేబర్ కోడులు రద్దు చేయాలని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, లేబర్ కోడుల అమలు కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమేనని నాయకులు విమర్శించారు. దేశ ప్రజల ప్రయోజనాలను, కార్మిక హక్కులను పణంగా పెట్టి కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల సేవలో తరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ సంస్థల వున్నందువలనప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతున్నాయని లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మటం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బలహీన పరుస్తుందని విమర్శించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మిక హక్కుల కోసం కామ్రేడ్ కిరణ్ నాయకత్వంలో సిఐటియు నిర్వహించిన పోరాటాల వల్లనే వేలాది వేలాదిమంది కార్మికుల పర్మినెంట్ అయ్యారని గుర్తు చేశారు. ఆర్టిజన్స్ కన్వర్షన్ కోసం సిఐటియు మార్గదర్శకత్వంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ చేస్తున్న పోరాటాలను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్ కు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా ఎస్ ఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కంపెనీ కార్యదర్శి బొల్లి వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం జిపిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎఫ్ సాధన కోసం అన్ని క్యాడర్ల ఉద్యోగులు, కార్మికులను ,యూనియన్లను కలుపుకొని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ ఇ కార్యాలయం ముందు ధర్నా అనంతరం ఎస్ ఈ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. సమస్యను ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎస్ ఇ హామీ ఇచ్చారు. సిఐటియు కార్యాలయంలో కిరణ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వర్ధంతి సభకు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి పులి గణేష్ అధ్యక్షత వహించారు. వర్ధంతి సభ,ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కొలగాని రమేష్, జిల్లా అధ్యక్షులు కూను రాజు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాములు ,జిల్లా నాయకులు పదిలం శ్రీనివాస్ జి వెంకన్న, ఏడుకొండలు, కనుకు సత్యనారాయణ ,జిలాని తోకల శ్రీను ,వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల భారత త్రివిధ దళాలకు మాజీ ఎంపీ నామ అభినందనలు

**-17వ లోక్ సభలో నే పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయాలని కేంద్రాన్ని కోరా - మాజీ ఎంపీ నామ**

**న్యూఢిల్లీ/ఖమ్మం (సూర్య బ్యూరో):**




పహల్గామ్ దాడి అనంతరం ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరవలేమని ఈ సందర్భంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం పట్ల భారత త్రివిధ దళాలుకు అభినందనలు తెల్పుతూ బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. బుధవారం తెల్లవారుజామున భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా మళ్లీ ఒకసారి భారత పౌరులకు భద్రత కల్పించేందుకు సైన్యం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను అభినందిస్తూ భారత సైనికులకు నామ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత పదిహేడవ లోక్ సభలో చారిత్రాత్మక ది జమ్మూ %ఢ% కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ బిల్ లోక్ సభ లో ప్రవేశపెట్టినప్పుడు తమ నాయకుడు కేసీఆర్ సూచనలకు అనుగుణంగా నాడు బిఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఆ బిల్లుకు మద్దతు తెల్పడం తో పాటు పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయండని నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం చాలా సంతోషకరం

**- ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




నిన్న రాత్రి ఒంటిగంట సమయంలో భారత్ యొక్క ఆర్మీ పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలపై నివాసాలపై 9 చోట్ల దాడి చేసి సక్సెస్ఫుల్గా వాటిని నిర్మూలించడం పట్ల భారతజాతి మొత్తం ఈరోజు భారత ఆర్మీకి అభినందనలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తుందని ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి అన్నరు . ముఖ్యంగా పాకిస్తాన్ ఆ దేశంలోని ప్రజల గురించి వారి యొక్క అభివృద్ధి గురించి ఆలోచించకుండా భారతదేశం మీద ఉన్న అక్కస్సుతో పాకిస్తాన్లో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వారికి అండదండలుగా నిలుస్తూ ప్రపంచంలో జరిగే అన్ని ఉగ్రదాడులకు పరోక్షంగా సహకరిస్తుందని ఇప్పటికైనా ఇది మానుకోకపోతే ప్రపంచ పటంలో పాకిస్థాన్ ఉనికి ఉండకుండా పోతుందని కాబట్టి ఇకనుంచి అయినా బుద్ధి తెచ్చుకొని తన ప్రజలకు మేలు చేసే విధంగా ఎలా అభివృద్ధి చెందాలో ఆలోచించాలని హితవు చెప్పారు భారతదేశం శాంతి కాముక దేశం కానీ మన ప్రజలపై ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునే పరిస్థితి ఈ రోజుల్లో లేదని ఈ సింధూర్ దాడితో ప్రపంచానికి అర్థమయ్యేటట్లు చేసిందని అన్నారు కాబట్టి మన భారతదేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి యొక్క రాజకీయ అజెండాలను పక్కనపెట్టి ఏకతాటిపై భారత దేశ ప్రభుత్వానికి అండగా ఉండి ఇంకా ఏ దేశము భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా చేయడానికి అందరూ సహకరించాలని అన్నారు అలాగే ప్రజలందరూ కూడా ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు ఉన్న సమయంలో ప్రభుత్వం చెప్పే సూచనలను పాటించి ప్రతి ఒక్కరూ మన ఇండియన్ ఆర్మీకి భారత ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# దేశం జోలికొస్తే సహించేది లేదు

**-అవసరమైతే యుద్ధానికైనా సిద్ధమే, -బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**-ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు**





**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-మే 07**

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో సిందూరాన్ని కోల్పోయిన ఆడపడుచుల కన్నీటి నుండి రాలిపడిన కెరటమే "ఆపరేషన్ సిందూర్" అని భారతీయ జనతా పార్టీ తమిళనాడు,కర్ణాటక సహ ఇన్‌చార్జ్, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైరా నియోజకవర్గ కేంద్రంలోని కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కుల గణన, జనగణన అవగాహన సదస్సుకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత వైరా పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీతో పాటు, దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సైనికులకు మనోధ్కైర్యంతో పాటు, ఆశీస్సులు అందించాలని ప్రత్యేకంగా యాగం చేసి పూజలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో దేశ రక్షణ కోసం దీవెనలు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నూతన మండల అధ్యక్షుడు మనుబోలు వెంకట క్రిష్ణ అధ్యక్షతన జరిగిన జనగణన, కుల గణన అవగాహన సదస్సులో ప్రసంగించారు.దేశ పౌరుల జోలికొస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని, ముఖ్యంగా పహల్గాం దాడి జరిగిన వారంలోనే ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం నిర్వహించి,9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దేశ సత్తా చాటారని మోడీ ప్రభుత్వంతో పాటు, భారత సైనికులను అభినందించారు. ముఖ్యంగా పహల్గాం దాడిలో హిందువులా ముస్లింలా అని గుర్తించి మరీ హత్యాకాండను కొనసాగించిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ చెంపపెట్టులాంటిదని, అవసరమైతే ఈ విషయంలో యుద్ధానికి కూడా వెనకాడే ప్రసక్తే లేదనేది మోడీ సంకల్పంగా అభివర్ణించారు. పాకిస్తాన్‌తో పాటు ఆదేశానికి సహకరిస్తున్న చైనా, శ్రీలంక దేశాలు కూడా బుద్ధిగా ఉండాలని, లేనిపక్షంలో తీవ్ర మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జనగణన, కులగణనలాంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఆపరేషన్ సిందూర్‌లాంటి ప్రతీకార కార్యక్రమాలకు కూడా భారత్ వెనుకాడబోదనే సంకేతాలు ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ పౌరుల సంరక్షణ కోసం భారత రక్షణశాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. మోడీని స్ఫూర్తిగా తీసుకొని బిజెపి శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పార్టీ అభివృద్ధికి, దేశ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోడీ,భారత సైనికుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.దేశ రక్షణ కోసం.. సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పార్టీ శ్రేణులతో పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. జిల్లా నుండి నూతనంగా నియమితుల్కైన 10 మండలాల అధ్యక్షులను ఈ సందర్భంగా బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావులు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, నున్నా రవి కుమార్, మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, దొడ్డా అరుణ, మణి, పమ్మి అనిత, వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ 20వ అధ్యక్షునిగా వై బుచ్చి రామారావు

**వైరాసూర్యమేజర్ న్యూస్::**





వైరా లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షుడిగా క్లబ్బు సీనియర్ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామాం ావు 2025.26 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వైరా క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు .వైరాలో శ్రీ సాయి మందిరంలో బుధవారం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగు లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ సమక్షంలో బుచ్చి రామారావు ఏకగ్రీవ ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు.2025.26. సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులుగా రంగా సత్యనారా యణ రెండవ వైస్ ప్రెసిడెంట్ గా ఏపూరి రాజారావు సెక్రటరీగా చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారిగా గద్దె నీరజ జీఎస్టీ కోఆర్డినేటర్ గా కన్యధారి హనుమాయమ్మ జిఎంటి కోఆర్డినేటర్ గా కొల్లా రాంబాబు జిఈటి కోఆర్డినేటర్ గా షేక్ లాల్ అహ్మద్ క్లబ్ పిఆర్ఓ గా పులి కృష్ణార్జున రావు ఎన్నికైనట్లు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఆయన హర్షం ప్రకటించారు. వైరా లయన్స్ క్లబ్ గొప్ప చరిత్ర కలిగిందని అందుకు పూర్వపు అధ్యక్షులు సహకారం క్లబ్బు సభ్యులు అంకితభావంగా పనిచేయడం వలన క్లబ్బుకు చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం క్లబ్బుకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అంతర్జాతీయ స్థాయిలోనే అగ్రగామిగా నిలిచిందని కోట్లాది రూపాయలతో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందిందని అన్నారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి చింతనపు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు కట్ల సురేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని దుర్గాప్రసాద్ వీరారెడ్డి నంబూరి రామారావు కొమిరిశెట్టి శ్రీధర్ దాసు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు

# దేశంలో యుద్ధ వాతావరణం

## -తీరు మార్చుకోని మోడీ, -హామీలపై ప్రజల్లో సన్నగిల్లుతున్న విశ్వాసం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

-సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో పహల్గాం దాడి తర్వాత దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని సరిహద్దుల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దానిని తుద -ముట్టించాల్సిందేనని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం బెజవాడ రవి అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ మోడీ ఆలోచనలో ఎటువంటి మార్పు లేదని ప్రజల గురించి కాకుండా సంపన్న వర్గాల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు సంబంధించి పని దినాలు తగ్గించడం, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్తతను మత ఉన్మాదులు అవకాశంగా తీసుకోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రభుత్వం పట్ల విశ్వసనీయత సన్నగిల్లుతుందని హేమంతరావు తెలిపారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో ప్రభుత్వం లక్ష్యం దిశగా పని చేయలేదన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే కేవలం 40 శాతం మాత్రమే రుణమాఫీ పూర్తయినట్లు తెలుస్తుందని హేమంతరావు అన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో వేశామని చెబుతున్నప్పటికీ అది కూడా అమలు కాలేదన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న జాప్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన తెలిపారు. కోతలు విధించడంతో పాటు కొనుగోళ్లలో లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి -వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయని భవిష్యత్తులో ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హేమంతరావు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పని దినాలను తగ్గించిందని సగాని -పని దినాలు తగ్గించడం వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై



స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రైతు బీమా, పంటల బీమా విషయంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పంటల బీమా అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతరత్రా కారణాలతో పంటలు నష్టపోవడం జరుగుతుందని బీమా వర్తించక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని హేమంతరావు తెలిపారు. శత వసంతాల సిపిఐ ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఈ మహాసభకు 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. ముగింపు సభకు ముందు మండల, జిల్లా, రాష్ట్ర జాతీయ మహాసభలు జరగనున్నాయని నిర్ణీత తేదీల్లో ఖమ్మంజిల్లాలోని అన్ని మండల మహాసభలను పూర్తి చేయాలని హేమంతరావు స్పష్టం చేశారు. కార్యక్రమాల నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టగా మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ -మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు జన్మించటం అదృష్టంగా భావించాలి!

### - మగ పిల్లలతో సమానంగా పెంచాలి

### - మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొమ్మినేపల్లి లో మా ఇంటి మణిదీపం కార్యక్రమం ను బుధవారం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన లాకావత్ అశోక్ రాధాదంపతులను శాలువా కప్పి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, సత్కరించిస్వీట్ బాక్స్, ప్రశంస పత్రం అందజేశారు.జన్మించిన ఆడబిడ్డలకు దుస్తులను సైతం అందజేశారు.ఆడపిల్లలను ప్ర తి తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా పెంచాలని,వారికి సమాన హక్కులు కల్పించాల ని కోరారు.ఆడపిల్లలను పుట్ట నిద్దాం,చద వనిద్దాం, ఎదగని ద్దాం అన్నారు. సమాజంలో ఆడపిల్లల అభివృద్ధి, సంక్షేమా నికి ప్రతి ఒక్కరూ పాటుపడాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్. సిడిపిఓ దయామని. ఎంపీ ఓ పి ప్రభాకర్ రెడ్డి. ముచ్చర్ల సెక్టార్ సూపర్వైజర్ జి కృష్ణకుమారి. పంచాయతీ కార్యదర్శి జి శంకర్. అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కమ్యూనికేషన్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన

### - ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఢిల్లీలో బుధవారం జరిగిన కమ్యూనికేషన్ మరియు ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఆ కమిటీ ఛైర్మన్ ఆహ్వానం మేరకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం హాజరయ్యారు. స్వయానా కమ్యూనికేషన్, ఐటీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రఘురాం రెడ్డి.. ఆ కమిటీ ఛైర్మన్ నిషికాంత్ దూబే సారధ్యంలో పార్లమెంట్ లో జరిగిన ఈ కీలక సమావేశానికి హాజరై..డిజిటల్ ఇండియా, హాకింగ్ నివారణ తదితర పలు అంశాలపై చర్చించారు. పార్లమెంట్ లో ఈ ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఎంపీ రామసహాయం ఢిల్లీ పర్యటన ఇంకా..కొనసాగుతోంది.

## రోడ్డెక్కిన రైతన్నలు స్తంభించిన ట్రాఫిక్

### - తహసిల్దార్ హామీతో రాస్తారోకో విరమణ

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ విధానాలపై ఆగ్రహించిన రైతన్నలు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బైఠా యించారు.వివరాల్లోకెళ్తే మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలతో కూడిన అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చటంతో మండలంలో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం,తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షార్పనం కావడంతో కుర్నవల్లి గ్రామానికి చెందిన రైతులు బోరుమన్నారు.ప్రభుత్వం తమ ధాన్యాన్ని ఖరీదు చేయాలని, గన్ని సంచులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్లనే తమ పంట నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా రైతులు రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసుకొని నానా తంటాలు పడుతుంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రతి గింజ కొంటాం, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ ,ఆచరణకు నోచుకోని మాటలు చెబుతూ రైతులను మోసగిస్తున్నారు అని ఆరోపించారు.ధాన్యం మార్కెట్ కి తెచ్చి 15 నుండి 20 రోజులు గడుస్తున్నా రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. అధికారుల్లో జవాబుదారితనం లేదని,రాజకీయ పలుకుబడి ఉంటేనే కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తేమ పేరుతో ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం



జరుగుతుందన్నారు.తేమచేత ఉన్న గన్ని సంచులు సకాలంలో ఇవ్వకుండా,కాంటా వేసిన బస్తాలను లారీల్లో పంపకుండా కాలయా పన చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని లేని పక్షంలో రహదారులను దిగ్బందించి, వంటా,వార్పు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సుమారు 45 నిమిషాలు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని ,20వేల గన్ని సంచులు,నాలుగు లారీలు వెంటనే పంపిస్తామని,మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.దీంతో రాస్తారోకోను రైతులు విరమించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, పులి కృష్ణయ్య,షేక్ మస్తాన్,చల్లా నాగేశ్వరరావు,కట్టా దర్గయ్య,అయిలూరి చలపతి రెడ్డి, ఐలూరి సత్యనారాయణ రెడ్డి,వర కిషోర్ రెడ్డి,జంగం కృష్ణారెడ్డి, అనుముల కృష్ణయ్య, కోలేటి ప్రసాద్, పగడాల కృష్ణారెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## కుటుంబంలో ఆడ పిల్ల పుట్టటం వరం

### -ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కుటుంబంలో ఆడ పిల్ల పుట్టటం వరంలాంటిదని ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి అన్నారు.మండలం లోని బుద్ధారం లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు బుధవారం వెళ్లి చినారులను ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.సర్టిఫికెట్ ను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే... అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటా రని అన్నారు. వారి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడు



తున్నట్లు పేర్కొన్నారు. చెరువుమాధారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుకలు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలంలో సూపర్వైజర్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచరు ప్రమీలా, నాగమణి,ఆయా లు,తలిదండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలి...

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-జిల్లా కలెక్టరేట్ లో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ ప్రభుత్వ పాఠశాలలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**






ఖమ్మం (సూర్య బ్యూరో): విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు అడ్జస్ట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని హెడ్ మాస్టర్ లకు సూచించారు. బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తాయని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 15 నాటికి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదులు అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కే. రవి కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్ రామకృష్ణ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ హెడ్మాస్టర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీలు, ఏ.పి.ఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికంగా అవగాహన పెంచుకోవాలి...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) విద్యార్థుల ప్రతిభను వెలికితీయుటా నికి సాంకేతిక పరమైన పరిజ్ఞానం ఎంతో అవసరమని విజయ ఇంజనీ రింగ్ కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ తెలిపారు.మండలంలోని తనికెళ్ళ సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల లో ఆవిష్కార్ 2025 కార్యక్రమంలో భాగంగా సాంకేతిక పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్,వైస్ చైర్మన్ విజయలక్ష్మి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే విద్యార్థి దశ నుండే పట్టుదల వుండాలని ప్రతి రంగంలో సాంకేతిక పరమైన పరిజ్ఞానం ఎంతో అవసరమనీ పేపర్ ప్రజెంటేషన్,కోడ్,ప్రాజెక్టు ఎక్స్ పో, జామ్ ,పోస్టర్ ప్రజెంటేషన్,క్విజ్ మొదలగు పోటీలలో పాల్గొంటాం ఉపయోగకరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.,చిన్నయ్య, అయోషా తరణం,కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏ ఓ ఫరీద్ బాబా,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం (సూర్య బ్యూరో): నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పు డూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

**-తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు, -భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**
**-బోనకల్ మండలం జానకిపురం, రామాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.**








ఖమ్మం (సూర్య బ్యూరో):/బోనకల్, మే-7

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం జానకిపురం, రామాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగి౦దని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు.

రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయిం చుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జానకిపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 100, రామాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 45 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**- ఈ పి ఎఫ్ నుండి జి పి ఎఫ్. చేయాలి : టిజియుఈఈ యు - సీఐటీయూ.**



ఖమ్మం (సూర్య బ్యూరో): విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులకి , కార్మికులకి, ఆర్టిజన్ అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈరోజు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఇ ఆఫీసు నందు దరఖాస్తు ఇవ్వడం జరిగినది. శాఖలో చాలా తక్కువ మంది ఉద్యోగులు ఉన్నారని నిరంతరం కష్టపడి పని చేస్తున్నారని అహర్నిశలు కష్టపడి పనిచేసే ఉద్యోగులకు అందరికీ టెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈపీఎఫ్ నుండి జి పీఎఫ్ కి మార్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడం జరుగుతుంది అని ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొన్నది . ఇదే రోజు కార్మికుల హక్కుల కోసం పనిచేసిన మాజీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కి నివాళులు అర్పించడం జరిగినది . ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు . ఎం .ప్రసాద్ జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు , జిల్లా నాయకులు , గంట శ్రీనివాసరావు ఎల్వి కృష్ణారావు ,ఎం.రాధ తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి మందిరం యందు ఆరాధన మహోత్సవం

వైరాసూర్యమేజర్ న్యూస్ః

ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిరము నందు స్వామివారి ఆరాధన మహోత్సవం బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షలు నరసింహ చారి మాట్లాడుతూఅఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన శాసనకర్త జాతి మత కుల భేద రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరా ట్ సామ్రాట్ స్వరూపులైన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారు లోక కళ్యాణం కోసం వైశాఖ వైశాఖ శుద్ధ దశమి నాడు సచ్చిదానంద స్వరూపుడు పై చూపు నిలిపి తపోవజ్ఞానముతో జీవ సమాధి ప్రవేశం చేశారు. స్వామి వారు జీవ సమాధి తపోవనిష్ట పొంది నేటికీ 332 సంవత్సరాలు అవుతుంది. ఆ శుభదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ఆరాధనా మహోత్సవాలు జరుపుకొనుచున్నారని కానీ వైరా పట్టణంలో నియోజకవర్గ హెడ్ క్వార్టర్లు స్వామివారికి గుడికి స్థలం కావాలని ప్రభుత్వానికి విన్నవించారు.స్వామివారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర గల చింతోజు నాగేశ్వరరావు ఇంటిదగ్గర స్వామివారి చిత్రపటము, ధ్వజమునకు పూజలు నిర్వహించి ద్విచక్ర వాహనాల ర్యాలీ తో ఊరేగింపుగా బయలుదేరి శాంతినగర్ , సత్రం బజార్, గాంధీ చౌక్ , కూరగాయల మార్కెట్ , బ్రాహ్మణపల్లి , రింగ్ రోడ్డు మార్గం ద్వారా స్వామి వారి మందిరమునకు చేరుకున్నారు. ఊరేగింపుగా తీసుకువచ్చినటువంటి స్వామివారి ధ్వజమును స్వామివారి మందిరం దగ్గర ప్రతిష్ట చేశారు. స్వామి వారి మందిరం దగ్గర ఏర్పాటు



చేసిన మండపంలో స్వామివారి జీవ సమాధి వద్ద చింతోజు. నాగేశ్వర రావు దంపతులచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల తర్వా త స్వామివారి జీవ సమాధిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు మండల అధ్యక్షులు రుద్రాక్షల నరసింహ చారి దంపతులు తూమాటి వీర బ్రహ్మాచారి బందారు అనంత చారి తూమాటి శ్రీరాములు సజ్జనపు పర్వతాచారీ తాటికొండ నాగేశ్వరరావు శోభనాచారి రంగు శ్రీనివాసాచారి ఎలగ ందుల రమణాచారి దంతోజు వెంకటాచారి చిట్టోజు. నాగేశ్వరరావు దోనోజు సుబ్బారావు కృష్ణ మోదేపల్లి అప్పారావు అర్చకులు రంగు పాపాచార్యులు పూజలు నిర్వహించారు ఇంకా కూరగా యల వ్యాపారులు అలాగే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు.

# వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అవార్డు పొందిన తొలి బాలల హక్కుల ఉద్యమకర్త భువన్ రిభు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనే దేశవ్యాప్త నెట్వర్క్ స్థాపించి బాలల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న భువన్ రిభు ని వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ గుర్తించి మెడల్ ఆఫ్ హానర్ అవార్డుతో సత్కరించిందని జస్ట్ రైట్స్ చిల్డ్రన్ నెట్వర్క్ లో భాగస్వామి అయిన యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్(ఎయిడ్) డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ ద్వారా సత్కరించబడిన తొలి భారతీయ న్యాయవాది బాలల హక్కుల ఉద్యమకర్త భువన్ రివ్యూ అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు .ఈ విధంగా ఖమ్మం జిల్లా పిల్లల రక్షణలో ఆయన దగ్గర సంబంధం కలిగి ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు ఖమ్మం జిల్లాలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామిగా ఉన్న యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా గత మూడు సంవత్సరాలుగా బాల్యవివాహాలు బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి కృషి చేస్తుందని తెలిపారు .ఈ అవార్డు రావడం భారతదేశంలో బాలల హక్కుల పరిరక్షణలో మరొక మైలురాయి అని 2030 నాటికి బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను సాధించడానికి తమకు ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన న్యాయ నిపుణుల సంఘం అని 1963లో స్థాపించబడినప్పటి నుంచి వివిధ ప్రముఖులు అయిన సర్ విన్స్టల్ చర్చిల్, నెల్సన్ మండేలా, రూత్ బార్డర్



గిన్స్బర్గ్ , స్పెయిన్ రాజు ఫెలిఫే 6 కెర్రీ కెనడి వంటి దిగ్గజ వ్యక్తులు వారు చేసిన కృషికి ఈ అవార్డు పొందారని వారి సరసన ఒక భారతీయుడు భువన్ రిభు చేరడం గర్వకారణం అని కొనియాడారు.ఇది భువన్ రివ్యూ కి వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు భారతదేశంలో ప్రతి బిడ్డను రక్షించడానికి క్షేత్రస్థాయిలో పని చేస్తున్న మనందరికీ అపారమైన గర్వకారణం అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిపాలన మద్దతుతో 2030 నాటికి బాల్యవివాహాల రహిత ఖమ్మం జిల్లాను రూపొందించడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు .అవార్డు ప్రధానం చేసే సందర్భంలో వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు జేవియర్ క్రమడేస్ మాట్లాడుతూ న్యాయం ప్రజాస్వామ్యమైన బలమైన స్తంభమని భువన్ రిభు దృఢంగా విశ్వసిస్తాడు .తన దేశంలోని అలాగే ప్రపంచంలోనే పిల్లల కొరకు మహిళల కొరకు నిరంతరం తన జీవితాన్ని అంకితం చేశాడు తన ప్రయత్నాల ద్వారా లక్షలాదిమంది పిల్లలు మహిళల హక్కులు రక్షించబడ్డాయి భవిష్యత్ తరాలకు రక్షించే చట్టపరమైన ఏర్పాట్లు చేయడం ద్వారా అయినా అవిశ్రాంత కృషికి గుర్తింపుగా ఈ అవార్డుకి అర్హుడు అన్నారు ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం (సూర్య బ్యూరో):

మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ. పనితీరును పెంచడం, వేగవంతం చేయడం కోసం (ఆర్.ఏ.ఎం.పి ) ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి. సెంటర్లు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి. కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కలెక్టర్ తెలిపారు. మేనేజర్ కు వయో పరిమితి 32 ఏళ్ళ వయస్సు, 5 నుంచి 10 సంవత్సరాల అనుభవం, అసిస్టెంట్ మేనేజర్ కు 27 ఏళ్ళ వయస్సు, 3 నుంచి 5 ఏళ్ళ అనుభవం ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్, కామర్స్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం %ఙ్ఙ్ఙ.అఆఎఎవ.స్రశిజ.అఆ% అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు నా సెల్యూట్

## - చదలవాడ సూరి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి పేర్కొన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు.భారత దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదని హెచ్చరించారు.

# భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ

## - ఆపరేషన్ సింధూర్‌పై స్పందన



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- భారత సైన్యం "ఆపరేషన్ సింధూర్" పేరిట పాకిస్తాన్, పీఓకే లోని ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడులు జరపడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినట్లు రక్షణ శాఖ ప్రకటించింది.ఈ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. "పహల్గాం దాడికి ఇదే సరైన ప్రతీకారమని, మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాకిస్తాన్‌లోని ఉగ్ర శిబిరాలు, మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించాలి" అని వారు పేర్కొన్నారు. తమ అభిప్రాయాన్ని "జై హింద్!" అంటూ ముగించిన ఈ నేతలు, దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న సైనికుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేశారు.

# త్వరతిగతిన ధాన్యం మిల్లులకు తరలించాలి....

## - సివిల్ సప్లై డీఎం శ్రీలత



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని సివిల్ సప్లై డీఎం శ్రీలత కొనుగోలు కేంద్రాల బాధ్యులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలంలోని చేగొమ్మ, జీళ్లచెరువు కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో బస్తాలు, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా అన్నిరకాల చర్యలు తీసుకుని సమస్యను అధిగమిస్తున్నా మన్నారు. తేమశాతం రాగానే వెంటనే కాంటాలు వేసి ధాన్యం మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం వెంట మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఏఈవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.